

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శుక్రవారం, డిసెంబర్ 19, 2025 పేజీలు: 6


## దేవరకద్ర మండలంలో కలెక్టర్

# విస్తృత పర్యటన

- హైస్కూల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన, విద్యార్థులతో సంభాషణ
-దేవరకద్ర పీహెచ్‌సీ ఆకస్మికంగా తనిఖీ
- పరిశుభ్రత, గర్భిణీ సంరక్షణపై ప్రత్యేక దృష్టి
- మోడల్ పీహెచ్‌సీగా అభివృద్ధికి ఆదేశాలు



మహబూబ్‌నగర్ డిసెంబర్ 18
(ప్రజా జ్యోతి బ్యూరో)

దేవరకద్ర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్షయపాత్ర పథకం ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారి చదువుపై వివరాలు తెలుసుకున్నారు. ఏవైనా సబ్జెక్టుల్లో ఇబ్బందులు ఉన్నాయా, సాయంత్రం స్నాక్స్ అందుతున్నాయా వంటి అంశాలపై ప్రశ్నించి సమాచారం సేకరించారు. ఉపాధ్యాయులతో జరిగిన చర్చలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఉపాధ్యాయులు

- మిగతా 2లో..



## కష్టానికి చెమట

# చిందించు



-అదృష్టం నీ దారిలో
పొంగి నమస్కరిస్తుంది
-మన నిబద్ధతకు మించిన దేవుడు లేడు
-మనం సాధించాలా
అనుకుంటే చెమట చిందించాలి
-డబ్బు పోతే మళ్ళీ డబ్బు సంపాదించవచ్చు
-పదవి పోతే తిరిగి పదవి పొందవచ్చు
-మన మీద నమ్మకం ఒక్కసారి దెబ్బ తింటే
-అది మన జీవితానికి
మచ్చగా మారుతుంది
-మనిషి అసలు విలువ
అతను చెప్పే మాటల్లో కాదు
-అతను తీసుకుని
నిర్ణయాల్లో కనిపిస్తుంది
-మనం నిలబెట్టుకునే నిజాయితీనే
-మనకు అసలు సంపద

2 లో

## అందరి సమన్వయంతోనే పంచాయతీ ఎన్నికలు

# విజయవంతం

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం లేకుండా మిల్లులకు

# రవాణా చేయాలి

- తూకం పూర్తయిన వెంటనే లారీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశాలు



2 లో

# కష్టానికి చెమట చిందించు

కొల్లాపూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి
పల్లె పల్లెల్లో ముగిసిన మూడు విడుదల స్థానిక సర్పంచ్ ఎన్నికలు మూడు పార్టీలు గ్రామాలలో ఓటర్లతో లాలించి బుజ్జగించి ఓట్లు వేయించి అభ్యర్థులను గెలిపించారు ఎన్నికల పండుగ ముగిశాయి గ్రామాలలో సుక్క ముక్క ఈక కరువు మళ్లీ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికలు వచ్చేవరకు వేచి చూడాలిమనిషి అసలు విలువ అతను చెప్పే మాటల్లో కాదు అతను తీసుకునే నిర్ణయాల్లో కనిపిస్తుంది ఎవరూ చూస్తున్నారు కాదన్న క్షణాల్లో కూడా సరైనదే ఎంచుకునే ధైర్యమే నిజమైన వ్యక్తిత్వం.కాలం మారుతుంది పరిస్థితులు ఒత్తిడి పెడతాయి అవకాశాలు తప్పుదారులు చూపిస్తాయి కానీ ఆ సమయంలో కూడా మనం నిలబెట్టుకునే నిజాయితీనే మన అసలు సంపద.డబ్బు పోతే మళ్లీ సంపాదించవచ్చు పదవి పోతే తిరిగి పొందవచ్చు కానీ మన మీద ఉన్న నమ్మకం ఒక్కసారి దెబ్బతింటే అది మన జీవితానికే మచ్చగా మారుతుంది.కాబట్టి క్షణిక లాభం కోసం జీవితకాల విలువను తాకట్టు పెట్టొద్దు ఎందుకంటే చివరికి మన మాటలు కాదు మనం చేసిన కర్మలే మనకు సాక్ష్యం కాబట్టి.విజయం తల చెమట నుండి మాత్రమే పుడుతుంది చేతుల రేఖల నుండి కాదు మన జీవితంలో అదృష్టం అనే మాట కేవలం ఓ బలహీనుల ధైర్యం మాత్రమే నిజమైన విజయం కష్టానికి క్రమశిక్షణకు పట్టుదలకు బానిస.మనం సాధించాలనుకుంటే చెమటచిందించాలి ఆత్మవశ్వాసాన్ని ప్రేరేపించాలి విజయానికి దారితీసేది అదృష్టం కాదు ఆలోచనల బలం మన శ్రమే దేవుడు మన కష్టానికి మించిన రక్షకుడు లేడు మన నిబద్ధతకు మించిన దేవుడు లేడు.చేతుల రేఖలు కాదు మన ప్రయత్నాలు మన భవిష్యత్తును రాయగలవు కష్టానికి చెమట చిందించు అదృష్టం నీ దారిలో వంగి నమస్కరిస్తుంది.



## మహబూబ్‌నగర్‌లో ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

### - డిసెంబర్ 19న ఐడీఓసీలో ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు ప్రత్యేక అవకాశం

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాను డిసెంబర్ 19, 2025న నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార తనిఖీ అధికారి నీలిమ తెలిపారు.ఈ మేళా మహబూబ్‌నగర్‌లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ), గది నెం. 218లో ఉదయం 11.00 గంటల నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు.జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని జిల్లా ఆహార తనిఖీ అధికారి సూచించారు. మరిన్ని వివరాల కోసం 8121259373, 7013483730 మొబైల్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## దేవరకద్ర మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాల ప్రహరీ, సైన్స్ ల్యాబ్ సదుపాయాలు లేవని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

**దేవరకద్ర పీహెచ్‌సీ ఆకస్మికంగా తనిఖీ**

దేవరకద్ర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర ఆవరణ పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు.
ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపర్చాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్, దేవరకద్ర పీహెచ్‌సీని ఆదర్శ ఆరోగ్య కేంద్రంగా (మోడల్ పీహెచ్‌సీ) తీర్చిదిద్దాలని సూచించారు. గర్భిణీ మహిళలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, హిమోగ్లోబిన్ శాతం, నెలనెలా జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్ తగ్గితే వచ్చే ఆరోగ్య సమస్యలను వివరించి, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.
అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ మహిళలకు కలెక్టర్ సూచించారు. అలాగే పీహెచ్‌సీ వైద్య అధికారితో చర్చించి, ప్రతి నెల జరుగుతున్న డెలివరీల సంఖ్య, ప్రతిరోజూ అవుట్‌పేషెంట్ల రాక, మందుల కొరత ఉందా వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.
తదనంతరం లేబర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో పీహెచ్‌సీ వైద్య అధికారి డా. శరత్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### అందరి సమన్వయంతోనే పంచాయతీ ఎన్నికలు

# విజయవంతం

నాగర్ కర్నూల్: డిసెంబర్ 18 ప్రజా జ్యోతి
అందరి సమన్వయంతోనే మూడు విడతలుగా 453 పంచాయతీలకు నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ఎన్నికల నిర్వహణ జరిగిందని అన్ని శాఖల సమన్వయమే విజయానికి కారణమని,ఎన్నికల విధులలో పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమన్నారు.అధికారుల సహకారంతో భద్రత ఏర్పాట్లు చక్కగా నిర్వహించామని పోలీస్ రెవిన్యూ,పంచాయతీరాజ్ శాఖల పనితీరును ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ప్రశంసించారు.ఎన్నికల సమయంలో ఓటర్లకు సౌకర్యాలు కల్పించామని భవిష్యత్ ఎన్నికల్లోనూ ఇదే సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ అన్నారు.అధికారుల సమన్వయంతోనేసమర్థవంతంగా ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించామని పరిశీలకురాలు రాజ్యలక్ష్మిఅన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,అధికారులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాప్యం లేకుండా మిల్లులకు

# రవాణా చేయాలి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే మిల్లులకు రవాణా చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 191 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి 1 లక్ష 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సుమారు రూ.260 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా, ఇప్పటివరకు రూ.219 కోట్లను రైతుల ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన రూ.40 కోట్లకు సంబంధించి ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా ఐకేపీ, పీఏసీఎస్ ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ధాన్యం కొనుగోళ్లలో జిల్లా పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల సంస్థ డీఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి లారీల ద్వారా మిల్లర్లకు తరలించేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని, ఎక్కడా జాప్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో డీఆర్‌డీవో నర్సింహులు, పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి టైటస్ పాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, వ్యవసాయ శాఖ ఏడీ హైమావతి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలతో పాటు లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన తొంబై ఏళ్ల వృద్ధుడు

**చిన్నంబావి దిశబర్ 18 (ప్రజాజ్యోతి)**
మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిన్నంబావి మండలంలో పెద్దమారూర్ గ్రామానికి చెందిన వడ్డే నరసింహ (90) ఏళ్ల వృద్ధుడు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచాడు.



## గ్రామస్తులు పశువుల కాపరులు గొర్రెల కాపరులు జాగ్రత్త

**కొల్లాపూర్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి**
మండల పరిధిలో ఉన్న ఎ ల్లూరు గ్రామ ప్రజలకు నమశ్శివాయలో పెద్దపులి పొలాల లో తిరుగుతున్నట్టు ఫారెస్ట్ అధికారులు గ్రామస్తులకు సమాచారంగ్రామస్తులు పశువుల కాపర్లు గొర్రెల కాపరులు జాగ్రత్త గ్రామ శివారులో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారుల సమాచారం.ఏలూరు గ్రామ పరిసర ప్రాంతమైన పొట్లపల్లి మహేష్ టీచర్ మామిడి తోటలోకి పెద్దపులి సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు అందుకని గ్రామస్తులు పశువుల కాపర్లు గొర్ల కాపర్లు పంట పొలాలకు కరెంటు తీగలు అమర్చిన వారు రాత్రి సమయాలలో జాగ్రత్తగా ఉండగలరని ఏలూరుగ్రామ పంచాయతీ ప్రజలకు తెలియజేస్తున్నా ఫారెస్ట్ అధికారులు.

# ఫారిన్ కంపెనీలకు పెద్ద మొత్తంలో అవకాశం

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎల్ఐసి బ్రాంచ్ విషయంలో ఎల్ఐసి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి.రంగారావు మాట్లాడుతూ..ఎఫ్డిఐ 100% ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74 నుండి 100 శాతానికి పెంచడం వలన ఫారిన్ కంపెనీలకి పెద్ద మొత్తంలో అవకాశం యాక్సెస్ లభిస్తుంది తప్ప దేశీయ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఎలాంటి లాభం ఉండదు. ఇప్పుడున్న 74% ఎఫ్డీఐ పరిమితి దాదాపు ఏ ఒక్క ప్రైవేట్ కంపెనీ కూడా పూర్తిగావినియోగించుకోలేదు. 25 ప్రైవేట్ కంపెనీలలో కలిపి ఇప్పటి వరకు కేవలం 32% మాత్రమే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు సగటున ఉన్నట్లుగా ప్రభుత్వ లెక్కలు ఉన్నవి. ఇప్పుడు ఈ ఎఫ్డీఐల పరిమితి 100 శాతానికి పెంచడం ద్వారా మొదటి ప్రమాదం స్వదేశీ కంపెనీలు విదేశీ కంపెనీలకు తమ వాటా మొత్తాన్ని అమ్ముకొని ధారాదత్తమైపోయే ప్రమాదం ఉన్నది. రెండవది ఏర్పడబోయే కొత్త ప్రైవేట్ కంపెనీలన్నీ వందశాతం విదేశీ పెట్టుబడితో ఏర్పాటయ్యి, సదరు విదేశీ కంపెనీల ప్రాబల్యం భారత ఇన్సూరెన్స్ మార్కెట్ పై పెరుగనున్నది. ఇక మూడోది భారతదేశ ప్రజల పొదుపుపై విదేశీ కంపెనీల ఆధిపత్యం మరింత పెరుగనున్నది. దేశీయ కంపెనీలు గానీ, లేదా ప్రజానీకంగానీ ఈ పెంపును కోరుకోలేదు. కేవలం విదేశీ పెట్టుబడికి తలొగ్గి కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్జాతీయ పెట్టుబడి అజమాయిషీ మన దేశంపై ప్రబలంగా ఉన్నది అనడానినిక్ ఇది ఇదర్శనం. ఈ ఎఫ్డిఐ పెంపు ద్వారా సబ్కా బీమా సాధించడమనే స్లోగన్



అర్థరహితం. అందరికీ 1947 నాటికి బీమా సౌకర్యాన్ని అందివ్వాలంటే ప్రజల చేతిలో కొనుగోలు శక్తి పెరగాలి తప్పా, విదేశీ కంపెనీలొచ్చి పాలసీలను అమ్మడానికి ప్రయత్నిస్తే జరగదు. పైగా పట్టణ వ్యాపారమంతా విదేశీ కంపెనీల దారదత్తమయ్యే ప్రమాదముంది అని రంగారావు తెలియచేశారు.
ఇట్టి కార్యక్రమంలో ఆఫీసర్ దివాకర్ జాన్ సుందర్, భాస్కర్, ఎంప్లాయిస్ రంగయ్య, ఉదయ్, రాఘవేంద్ర మల్లికార్జున, సురేందర్ శెట్టి మరియు ఏజెంట్ మిత్రులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సత్తూర్ సాయి ప్రణీత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వార్డు ప్రజలు

**చిన్నంబావి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద మారూర్ గ్రామ పంచాయతీకి చెందిన సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా 10వ వార్డు సభ్యుడిగా పోటీ చేసి 14 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ మాటాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన పదో వార్డు ప్రజలకు, ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, అందరి సహకారంతో 10వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల విజయం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిజాయితీగా సేవలందిస్తానని సత్తూరు సాయి ప్రణీత్ గౌడ్ స్పష్టం చేశారు.

# గద్వాల ఎమ్మెల్యే తీరుపై మండిపడిన బాసు హనుమంతు నాయుడు

## -గద్వాల ఎమ్మెల్యే బి ఆర్ఎస్ పార్టీలోనే ఉంటే బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు ఎందుకు రాలేదు

**గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18:**
గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని పై ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని చెప్పడంపై గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గద్వాల ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గత సెప్టెంబర్ నెలలో కేటీఆర్ గద్వాల్ పర్యటనకు వచ్చినప్పుడు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.? అదేవిధంగా మొన్న జరిగిన స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మీ ఫోటో పెట్టుకొని గ్రామాలలో ప్రచారం చేసి,గెలిచిన సర్పంచులను కాంగ్రెస్ సర్పంచులు అనిపించుకుని,నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా అని ఎమ్మెల్యే నిమిషానికి ఓ మాట మారుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు,సభలకు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు.?ఎమ్మెల్యే ఏ



పార్టీలో ఉన్నాడో కూడా ప్రజలకు తెలియకపోవడంతో నియోజకవర్గ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాజారెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,మోనేష్,శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,తిమ్మప్ప గౌడ్,జాంపల్లి భరత్ సింహాండ్డి,అంజి,రజినీబాబు,గంగాధర్,గోవర్ధన్,చిన్నయాదవ్,రాజు,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్మనూర్ లో బిజెపి, బీఆర్ఎస్ కూటమి ఘనవిజయం

**అడ్డాకుల. డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**



అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థి మునగల లక్ష్మీ 358 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ సాగర్ తెలిపారు. కన్మనూర్ గ్రామంలో 955 మంది ఓటర్లు ఉండగా టిఆర్ఎస్, బిజెపి కూటమి అభ్యర్థికి 640 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి 282 ఓట్లుపడ్డట్లు ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ సర్పంచులు

**అడ్డాకుల డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి )**
బుధవారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన అభ్యర్థులు గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అన్న సాగర్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అన్నసాగర్, రావులపల్లి, కొత్తూరు,శేర్పల్లి, మదిగట్ల, లంబడికుంట తండా, గుడిబండ, పొన్నకల్, తిమ్మాపూర్, దాసరిపల్లి, గోపన్ పల్లి, సుంకరోనీపల్లి, జానంపేట, చక్రాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యులను ఆల వెంకటేశ్వర రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




# కాన్‌కుర్తి సర్పంచ్‌కు డాక్టర్ కాకర్ల ఘన సన్మానం

## - అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య



**దామరగిద్ద డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండలం కాన్‌కుర్తి గ్రామ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన నారాయణను అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నారాయణకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాకర్ల భీమయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరాల అనంతరం కాన్‌కుర్తి గ్రామంలో బీసీ అభ్యర్థి సర్పంచ్‌గా గెలుపొందడం గర్వకారణమని పేర్కొన్నారు. బీసీ వర్గాల అభివృద్ధికి ఇది మంచి సంకేతమని, భవిష్యత్తులో మరింత మంది యువత, నాయకులు సర్పంచ్ నారాయణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాకు ఆదర్శ గ్రామంగా కాన్‌కుర్తిని తీర్చిదిద్దాలని సర్పంచ్ నారాయణ ముదిరాజును డాక్టర్ కాకర్ల భీమయ్య కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పాలన సాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ నారాయణతో పాటు వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అయ్యప్ప స్వామి భక్తులు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి 22వ మహా పడిపూజ





– గురుస్వాములు శంభులింగం మహేందర్‌నాథ్

**దామరగిద్ద డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల కేంద్రంలోని అంబా భవాని గుడి ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వామి 22వ మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా సాగింది. ఉదయం నుంచే గుడి ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగగా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

సన్నిధాన గురుస్వాములు మహేందర్‌నాథ్ శంభులింగం ఆధ్వర్యంలో పూర్ణాపుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బసవేశ్వర గుడి సమీపం నుంచి ప్రారంభమైన కలశ ఊరేగింపు సంప్రదాయ వాయిద్యాలు భజనలు స్వామి శరణం ఘోషల మధ్య పురవీధుల గుండా సాగింది. ఊరేగింపు సమయంలో మహిళలు నిండు కడవలతో ముందుకు వచ్చి అయ్యప్ప స్వామివారి పాదాలకు జలాభిషేకం చేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం కలశాన్ని పూజామంటపానికి చేర్చి విశేష పూజలు కొనసాగించారు. స్వామివారికి పవిత్ర జలాలతో పంచామృతాభిషేకం గంధ కుంకుమ పుష్పార్చన వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పదునెడు అంబడ్లు వెలిగించి మంగళహారతులతో స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష అయ్యప్ప తత్వంపై గురుస్వాములు ప్రవచనలు చేసి భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కనకాభిషేకాన్ని మద్దూరు మండలానికి చెందిన వినోద్ కుమార్ గౌడ్ (కన్నె స్వామి) రూ.33 వేల రూపాయలకు వేలంపాటలో గెలుచుకున్నారు. అలాగే వివిధ గ్రామాల నుంచి



వచ్చిన గురుస్వాములు అయ్యప్పలు భక్తులకు స్వామివారి అన్నప్రసాదాన్ని దాత హెూమ్ సాయి ఎలక్ట్రికల్స్ (బొంబాయి సెట్) వన్నడి వెంకటప్ప కుటుంబ సభ్యులు భక్తిపూర్వకంగా అందజేశారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అప్పి గురుస్వామి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవా సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య గురుస్వామి మద్దూరు మహేష్ గురుస్వామి గురుమిట్కల్ బుగ్గప్ప గురుస్వామి మొదేల్ గురుస్వాములు పాల్గొని పూజల్లో విశేషంగా భాగస్వాములయ్యారు. ఇట్టి కార్యక్రమంలో దామరగిద్ద సర్పంచ్ అద్దన్ కనికి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్పతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువకులు అయ్యప్ప మాలధారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచాలకట్ట ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కైవసం




**కొల్లాపూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**
పట్టణ కేంద్రంలో మంత్రి కార్యాలయం ఆవరణలో మంచాలకట్ట గ్రామంలో ఆరవ వార్డు టిఆర్ఎస్ పార్టీ తరపున నిలబడిన అభ్యర్థి మెంబర్గా గెలిచిన సంగనముని శివుడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాళ్ళ శివుడు తీర్థం పుచ్చుకున్నారు. మంచాలకట్ట గ్రామ అభివృద్ధి కొరకై వార్డులో పనుల అభివృద్ధికి గ్రామ అభివృద్ధి కొరకు పార్టీలో వెళ్లాను అని6. వ వార్డ్ మెంబర్ శివుడు వివరించారు. మంచాల కట్టా గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు 5 కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లు ఆరు అందులో ఉప సర్పంచ్ పదవి పోరం కొరకు టిఆర్ఎస్ పార్టీ ఆరవ వార్డు మెంబర్ గా నిలబడి గెలిచిన శివుడిని కాంగ్రెస్ పార్టీ తీర్థం మంత్రి జూపల్లి ఇచ్చారు.రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మంచాలకట్ట 6 వ వార్డ్ టిఆర్ఎస్ వార్డ్ మెంబర్ సంగనమని శివుడు.మంచాలకట్ట ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నది.కార్యక్రమంలో మంచాల కట్ట గ్రామ నాయకులు పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఎన్నికైన మీసాల పార్వతమ్మను అభినందించిన మీసాల రామన్న బ్రదర్స్

**ఆదర్శ గ్రామానికి జూపల్లి కృష్ణారావు సహకరించాలని మీసాల రామన్న విజ్ఞప్తి.**
**గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి.**
**ప్రధానమంత్రి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకునే విధంగా కృషి చేయాలి**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
వీపనగండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన మీసాల పార్వతమ్మ కృషి చేయాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న అన్నారు. గురువారం మీసాల పార్వతమ్మను వారి కుటుంబ సభ్యులను, మీసాల రామన్న కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, యువ నాయకుడు జూపల్లి అరుణ్ బాబు ల సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది, ప్రధానమంత్రి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రధానంగా గ్రామ మౌలిక సదుపాయాలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్, మీసాల రామన్న కుటుంబ సభ్యులు, సర్పంచ్ మీసాల పార్వతమ్మ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వెల్లటూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ బీఆర్ఎస్ కూటమి ఘన విజయం






**చిన్నంబావి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**
చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థి బెక్కెం సుజాతమ్మ (సుజాత టాకా రెడ్డి) 919 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.ఈ విజయం గ్రామ రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేనంత అపూర్వమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ప్రజల నుంచి లభించిన విశ్వాసం, మద్దతే ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ బి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రామ ప్రజలందరి తరపున శ్రీమతి బెక్కెం సుజాతమ్మ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలుపుతూ 919 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు సాధించడం ఆమె నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఆమె పాలనలో గ్రామం అభివృద్ధి, ఐక్యత, సంక్షేమంతో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం. ఆమె సేవలు గ్రామానికి చిరస్థాయిగా నిలవాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.విజయం అనంతరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లోకూర్తి గ్రామ సర్పంచ్ జోగు రాజుకు ఘన సన్మానం

**దామరగిద్ద డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
లోకూర్తి గ్రామ సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన జోగు రాజును బాపన్ పల్లి గ్రామ సర్పంచ్ గవినోల శ్రీనివాస్ (శీను) నివాసంలో కందెన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామాభివృద్ధి దిశగా ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో లోకూర్తి గ్రామ నాయకులు తోక నారాయణరెడ్డి అభంగాపూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొని జోగు రాజును అభినందించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది.



# విద్యార్థి జీవితంలో ఎస్సెస్సీ కీలక మలుపు: రవీందర్ రెడ్డి

**చిన్నంబావి డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి: మండలంలోని కొప్పునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఉదయం విశ్రాంతి సమయంలో అదే గ్రామానికి చెందిన ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల చదువు ప్రగతి, క్రమశిక్షణ విషయాలపై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె స్పందిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణలో చాలా మెరుగ్గా ఉన్నారని, చదువులో ఒకరిద్దరు మాత్రమే కొద్దిగా నిదానంగా ఉన్నారని తెలిపారు. అలాంటి విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నామని, పరీక్షలకు ఇంకా సమయం ఉన్నందున వారిని కూడా మంచి స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అనంతరం ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థుల తరగతి గదిని సందర్శించిన రవీందర్ రెడ్డి, హాస్టల్ విద్యార్థులతో పాటు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చే ఇతర విద్యార్థులతో కూడా పరిచయం చేసుకుని మాట్లాడారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున సమయాన్ని వృథా చేయకుండా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా వినాలని, ఇంటికి వెళ్లాక ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే మరుసటి రోజు పాఠశాలకు వచ్చినప్పుడు నివృత్తి చేసుకోవాలని చెప్పారు. త్వరలోనే విద్యార్థుల ఫలితాలను దృష్టిలో పెట్టుకుని ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు, అలాగే పాఠశాల ముగిసిన తరువాత కొంతసేపు స్పెషల్ క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు పాఠశాలలో జరిగే రెగ్యులర్, స్పెషల్ క్లాసులతో పాటు వసతిగృహంలో కూడా ట్యూటర్లు బోధన చేస్తారని చెప్పారు. త్వరలో హాస్టల్



విద్యార్థులకు 'ఆల్-ఇన్-వన్' పుస్తకాలు అందజేయనున్నట్లు, వాటి ద్వారా అన్ని సబ్జెక్టులను ఒకే పుస్తకంలో చదివే సౌకర్యం లభిస్తుందని వివరించారు. ఎస్సెస్సీ అనేది విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులై, భవిష్యత్తులో ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో ప్రవేశం పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి, వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు కళాబృందంచే ప్రదర్శన

**అడ్డాకుల. డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలో కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పింఛన్ యోజన, డిజిటల్ నగదు రహిత లావాదేవీలు, రైతులకు పంట రుణాలపై, మహిళా సంఘాల పొదుపు గ్రూపు రుణాలపై, బంగారు రుణాలపై కళాజాత బృందంచే మ్యాజిక్ షో ద్వారా ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారిచే బ్యాంకు కస్టమర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సందీప్ కుమార్,




ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్, క్యాషియర్ పావని, బ్యాంకు సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు విజయ్, మెజీషియన్ లక్ష్మీకాంత్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## చెల్లెపాడు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన పెద్ద నరసింహ

**చిన్నంబావి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**



చిన్నంబావి మండలంలో మూడో విడత స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చెల్లపాడు వెంకటంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెద్ద నరసింహా 135 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో గ్రామంలోని మొత్తం 8 వాళ్లకు గాను 7 వార్డుల్లోనూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులే విజయం సాధించడం విశేషం. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల విజయంతో గ్రామంలో పార్టీకి పూర్తి ఆధిక్యం లభించింది. విజయం అనంతరం పెద్ద నరసింహ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఓటేసి గెలిపించినందుకు గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు

## లంకాల గ్రామ సర్పంచ్ గా మెడిపల్లి శివారెడ్డి, ప్రజలకు కృతజ్ఞతలు

**నరువ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**



నారాయణపేట జిల్లా నర్వ మండలంలో ఈనెల 17. నాడు జరిగిన సర్పంచ్ ఎన్నికలకు లంకాల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేడిపల్లి శివారెడ్డి గురువారం స్థానిక ప్రజా జ్యోతి విలేకరితో మాట్లాడుతూ అభివృద్ధిని. కాంక్షిస్తూ స్థానిక ప్రజలు యువకులు మరియు సుదూర ప్రాంతాల నుండి ఎన్నో వ్యాయా ప్రయాసలకు ఓర్చుకొని వచ్చినటువంటి ఓటరు మహాశయులు సర్పంచ్ గా నాకు ఓట్లు వేసి 333 అత్యధిక మెజార్టీ అందించి, అలాగే 08 మంది వార్డు సభ్యులను గెలిపించిన మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానుఅలాగే ఎలక్షన్లకు ముందు గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యలను పరిష్కరిస్తానని మాట ఇచ్చిన విధంగా రాగల ఐదుసంవత్సరాలలో పూర్తి చేస్తానని మనస్ఫూర్తిగా మీకు హామీ ఇస్తునాను. నా యొక్క గెలుపుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అహర్నిశలు కష్టపడి పని చేసినటువంటి నా శ్రేయోభిలాషులు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను .

## ఉండేకోడులో బిజెపి హవా

### సర్పంచ్ గా జగన్నాథం 377 మెజార్టీ ఓట్లతో గెలుపు ఉప సర్పంచ్‌గా మొట్టే రాజు




**నర్వ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని ఉండే కోడు గ్రామంలో బిజెపి హవా చాటింది, ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో, బిజెపి పార్టీ తరఫున పోటీ చేసిన జగన్నాథం మరోసారి సర్పంచ్ గా 377 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం పట్ల ఆయన గ్రామస్తులందరికీ అభినందనలు తెలుపుతూ మాట్లాడారు, ఈ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామములో త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ కూడా ఆదరించి ఓట్లు వేసిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, 8 వార్డులతో పాటు సర్పంచ్ గా తాను ఎన్నిక కావడం పట్ల తనకు ఓటేసిన గ్రామస్తులకు మహిళలకు యువతకు, బిజెపి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, గ్రామ ప్రజలకు గ్రామానికి రుణపడి ఉంటానని గ్రామంలోని అన్ని విధాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు, అదేవిధంగా ఉప సర్పంచ్ గా మొట్ట రాజు రాజును ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు

## రాంపూర్ గ్రామ సర్పంచుగా స్వతంత్ర అభ్యర్థి ఉప్పరి నాగరాజు ఎన్నిక

**నర్వ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**



నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ గా ఉప్పరి నాగరాజు ఎన్నిక అయ్యారు, ఈనెల 17 న జరిగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామములో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల అభ్యర్థులు పోటీ తలపడినప్పటికీ స్వాతంత్ర అభ్యర్థిగా ఉప్పరి నాగరాజు బరిలో దిగి 236 ఓట్ల మెజార్టీతో సాధించానన్నారు, తనను ఆదరించి ఓట్లు వేసిన గ్రామస్తులు అందరికీ యువకులకు అభినందనలు తెలియజేశారు, గ్రామస్తులందరి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు

## వెల్లటూర్‌లో వార్డ్ నెంబర్ గా పరమళ్ల సుగుణ ఘన విజయం

**-బహుజన బిడ్డకు ఉప సర్పంచ్ పదవి కల్పించాలని**

**112 ఓట్ల మెజార్టీతో వార్డు నెంబర్ గా గెలుపొందారు**

**చిన్నంబావి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**



చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 9వ వార్డు నుంచి పరమళ్ల సుగుణ ఘన విజయం సాధించారు. మొత్తం 126 ఓట్లలో 112 ఓట్ల భారీ మెజార్టీతో వార్డు నెంబర్ గా విజయం సాధించడం జరిగింది ఎన్నికల్లో పరమళ్ల సుగుణ ఘన విజయం సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. భారీ మెజార్టీతో గెలుపొందిన పరమళ్ల సుగుణకు ఉప సర్పంచ్ పదవి కల్పించాలని గ్రామ పెద్దలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచును కోరుతున్నారు. బహుజన బిడ్డగా ప్రజల మద్దతుతో అత్యధిక మెజార్టీ సాధించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుని ఉప సర్పంచ్‌గా ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పరమళ్ల సుగుణ మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయంలో సహకరించిన ప్రతి వార్డు సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే నూతన సర్పంచ్ సుజాతమ్మకు, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం





### -ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ

**నాగర్ కర్నూల్: డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అచంపేట్ ఎమ్మెల్యే డాక్టర్.చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు.గురువారం కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగానాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన నిరసనలో ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంపై కేంద్రం ప్రభుత్వం వివక్ష చూపుతోందని విమర్శించారు.అదేవిదంగా నేషనల్ హెరాల్డ్ కేసులోనూ సోనియా గాంధీ,రాహుల్ గాంధీలను పదేళ్లుగా వేధిస్తున్న బీజేపీ%జుణ% కేసులను కోర్టు తప్పుపట్టినా రాజకీయ కక్ష సాధింపులు కొనసాగిస్తుందని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బనాయిస్తున్న బీజేపీ ప్రభుత్వం అరాచకాలను దేశ ప్రజలకు తెలియజేయడానికే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొనేవరకు




తమ పోరాటన్నికొనసాగిస్తామని అన్నారు,కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల భారీగా పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసానికి ప్రతీకగా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### - అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఆకర్షితులై 50 మంది కాంగ్రెస్‌లో చేరిక

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకొచ్చే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం రోజురోజుకు పెరుగుతుండటం మరోసారి రుజువైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మాచన్‌పల్లి గ్రామ అధ్యక్షులు తుమ్మల భారత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ బోయ శ్రీనివాసులు, నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బోయి రమేష్, పెద్ద గౌడి వెంకటయ్య, లక్ష్మమ్మ, మాజీ గ్రామ వార్డు సభ్యులు కొత్తకాపు రఘునందన్ రెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం.మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు మహబూబ్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మల్లు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచనలు పూర్తిగా ప్రజల అవసరాలకు ప్రతిబింబమని తెలిపారు. విద్య, వైద్యం, సంక్షేమం ప్రతి కుటుంబానికి చేరాలనే దృఢ సంకల్పంతో ఆయన నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. అభివృద్ధి అంటే కేవలం భవనాలు మాత్రమే




కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే నిజమైన అభివృద్ధి అనే భావనతో ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని కొనియాడారు.రాష్ట్రంలో పేదలు, మధ్యతరగతి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆశాకిరణంగా నిలిచిందని, రైతు, మహిళ, యువత సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి ఇంటికి చేరుతున్నాయంటే అది కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, అందుకు కార్యకర్తలే మూలస్తంభాలని అన్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ ఐక్యంగా కాంగ్రెస్ జెండాను ముందుకు నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుచ్చు మల్లె వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్, మాల నారాయణ, బోయ వెంకటయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలంలోని అమరగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పురసాల లింగమ్మ తన ప్రత్యర్థి పై 33 ఓట్ల ఆదిత్యంతో గెలిచారు. వార్డు సభ్యులలో ఏకగ్రీవంగా ఎన్నికైన మిద్దె రాఘవ ను గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం నూతనంగా ఎన్నికైన అమరగిరి గ్రామ సర్పంచ్ పురసాల లింగమ్మ ఉప మిద్దె రాఘవ ను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ గ్రామంలో గెలుపు ఓటములు తేడా లేకుండా అందరినీ కలుపుకొని గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్తులతో చర్చ చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా కోరారు అమరగిరి గ్రామ అభివృద్ధి సహకారానికి తమ వంతుగా కృషి చేస్తామని హామీఇచ్చారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్ అమరగిరి మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న,ఉచిత కంటి చికిత్స శిబిరం

### -ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 18ప్రజా జ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న,మంగళవారం ఉదయం 9:00 నుంచి 11:30 గంటల వరకు నాగర్ కర్నూల్ పాత కలెక్టరేట్ భవనం,గది నెం.102 లో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలామిక్ అధికారి కొట్ర బాలాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో ఉచితంగా కంటి ప్రత్యేక పరీక్షలు,సాధారణ పరీక్షలు,అవసరమైన వారికి క్యాటరాక్ట్ కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్

ఎనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో

రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా తరలించి

ఆపరేషన్లు చేస్తామన్నారు.శిబిరానికి వచ్చే వారు ముందుగా బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకొని

పరీక్షల రిపోర్టులు,ఆధార్ / రేషన్ కార్డు / ఓటర్ కార్డు వంటి గుర్తింపు కార్డు జిరాక్స్ లను వెంట తీసుకురావాలని అన్నారు.ఫోన్ నెంబర్ తప్పక ఇవ్వాలని,ఇతర వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించలన్నారు.

# నూతన సర్పంచ్ ను సన్మానించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**కృష్ణ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

కృష్ణ మండల పరిధిలోని కుసుమూర్తి గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మోనేష్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ప్రజల మద్దతుతో ఘన విజయం సాధించిన మోనేష్‌ను బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా తంగిడి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నూతన సర్పంచ్ మోనేష్‌కు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మోనేష్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామస్థులకు చేరాలనే లక్ష్యంతో పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



